క్లుప్తంగా

ఆయిల్‌పాం పంటలపై దృష్టి సారించాలి



బాల్కొండ: ఆయిల్‌పాం పంట సాగులో పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువగా ఉంటుందని బాల్కొండ ఉద్యానవన అధికారి రుద్ర వినాయక్ అన్నారు. శనివారం మండలంలోని నాగాపూర్‌లో రైతులకు ఆయిల్ పాం పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఒక ఎకరం వరి సాగు నీటితో మూడెకరాల ఆయిల్ పాం పంటను సాగు చేసుకోవచ్చన్నారు. సమావేశంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఆర్మూర్‌టౌన్: చేతివృత్తికి దూరమైన విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి అన్నారు. ఆర్మూర్ పట్టణంలో విశ్వబ్రాహ్మణులు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పథకాల్లో విశ్వబ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నూనె గంగాధర్, శ్రీరామ్ నర్సయ్య, రాగి నరేశ్, కళ్యాణ్, శ్రీకాంత్, మునాల్, నరేశ్, సంతోష్, రవి, ప్రదీప్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రజ్ఞ ఐఐటీ క్యాటలైజర్ లక్ష్యమని పాఠశాల కరస్పాండెంట్ వంశీకృష్ణ అన్నారు. శనివారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఉన్న ప్రజ్ఞ ఐఐటీ క్యాటలైజర్ విద్యాసంస్థ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్లకు నిధులు మంజూరు చేయాలి



నందిపేట్: మండలంలోని తల్వేద, కంఠం గ్రామాల మధ్య ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. రెండు గ్రామాల మధ్య ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండడంతో పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, జిల్లా నాయకులు పిప్పెర సాయారెడ్డి, గుజ్జి రాజేందర్ ఉన్నారు.

మొక్కలు నాటిన అధికారులు



రెంజల్: వన మహోత్సవంలో భాగంగా రెంజల్ మండలం బాగేపల్లి గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై ఎక్సైజ్ పోలీసులు, స్థానిక నాయకులు శనివారం ఈత మొక్కలు నాటారు. చెట్ల పెంపకంతో స్థానిక గౌడ కులస్తులు కల్లు విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రఫీదయొద్దీన్, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు సాయిబాబాగౌడ్, పోలీసులు పాల్గొన్నారు.

బాల్కొండలో కోతులతో ఇబ్బందులు



బాల్కొండ: మండల కేంద్రంలో నిత్యం కోతులు మందలు.. మందలుగా సంచరిస్తుండటంతో మండల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విఠలేశ్వరాలయం.. భక్తుల కొంగు బంగారం

- తొలి ఏకాదశిన ప్రత్యేక పూజలు
- రెండు రోజుల జాతరకు ముస్తాబు

నవీపేట: మండలంలోని యంచ శివారులో గోదావరి నది ఒడ్డున వెలసిన పాండురంగ విఠలేశ్వరాలయం ఆషాఢమాస తొలి ఏకాదశి పండుగకు ముస్తాబైంది. ఆదివారం ఉదయం వీడీసీ ఆధ్వర్యంలో గ్రామం నుంచి కాలినడకన కొండకు చేరుకుని ఆలయంలో కొలువుదీరిన విఠలేశ్వర స్వామికి నూతన వస్త్రాలను సమర్పిస్తారు. రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తారు. ప్రత్యేక ఉపవాసదీక్ష చేపట్టిన భక్తులు గుట్టపైనే జాగరణ చేసి మరుసటి రోజు(సోమవారం) మహా అన్నదానంలో పాల్గొని ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ ఉత్సవాల్లో మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల భక్తులతో పాటు ఉత్తర తెలంగాణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

ఆలయ విశిష్టత

మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాలోని పండరీపురంలో కొలువు దీరిన పాండురంగ, రుక్మాబాయిలను దర్శించుకునేందుకు రెండు శతాబ్దాల క్రితం ఇక్కడి ప్రాంతానికి చెందిన ఓ భక్తుడు ప్రతిఏడాది ఆషాఢ మాసంలో కాలినడకన వెళ్లేవాడు. వర్షాలు, ఈదురు గాలులు, జంతువులు, విషపూరిత కీటకాలను లెక్క చేయకుండా స్వామి వారిని దర్శించుకునేవాడు.



ఆలయంలో కొలువుదీరిన విఠలేశ్వరుడు

అతని భక్తికి మెచ్చిన పాండురంగడు ప్రత్యక్షమై దర్శనమిచ్చి ఓ కోరిక కోరుకోమంటాడు. దీనికి ఆ భక్తుడు తమ ప్రాంతానికి రావాలని కోరుతాడు. దీనికి సమ్మతించిన పాండురంగడు తాను నీవెంటే వస్తానని.. నీవు వెనుకకు చూడకూడదని షరతు విధిస్తాడు. భక్తుడు యంచ సమీపంలో అనుమానంతో వెనుకకు తిరిగి చూడగా స్వామి వారు అదృశ్యమవుతారు. సతీమణికి చెప్పకుండా భక్తుని వెంట వచ్చిన పాండురంగనిపై రుక్మాబాయి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఆయన వెనకాలే వచ్చిన ఆమె ఆయన పక్కన కాకుండా వెనుక ఉంటుంది. యంచ ఆలయంలో ఇరువురు వేర్వేరుగా కొలువుదీరి ఉన్నారని గ్రామ పెద్దలు తెలిపారు. ఇక్కడి విశిష్టతను తెలుసుకున్న సిర్నాపల్లి దొరసాని జానకీబాయి ఎత్తైన కొండపై ఆలయాన్ని నిర్మించారు.



కొండపై ఉన్న పాండురంగ విఠలేశ్వరాలయం

తొలి ఏకాదశి ప్రాధాన్యత

ఆషాఢమాసంలో వచ్చే తొలి ఏకాదశి రోజున మహావిష్ణువు క్షీరసాగరంలోని శేషతల్పంపై శయనిస్తాడు. యోగనిద్రలోకి జారుకునే ముందు భక్తుల కోరికలను నెరవేరుస్తారని నమ్మకం. విష్ణుమూర్తి రూపమైన పాండురంగ స్వామిని దర్శించుకునేందుకు పండరీపురం వెళ్లలేని భక్తులు యంచలోని విఠలేశ్వరాలయంలో పూజలు చేస్తారు. కార్తీక మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశి రోజున యోగనిద్రలో ఉన్న మహావిష్ణువు మేల్కొంటాడు. అందుకే యంచలోని ఎత్తయిన భయంకర అటవీ కొండపై ఈ రెండు సందర్భాల్లో మాత్రమే భక్తులు ఎక్కువగా కనిపిస్తారు.

ప్రజల భద్రత కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్



మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి



కాలనీవాసుల వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఆర్మూర్‌టౌన్: ప్రజల భద్రత కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్నట్లు ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో శనివారం రాత్రి ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఏసీపీతో సహా ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు సిబ్బంది ఇళ్లను తనిఖీ చేసి అనుమానితులను ప్రశ్నించారు. ఏసీపీ మాట్లాడుతూ.. ఇంటి అద్దె కోసం వచ్చే వారి వివరాలు, ఆధార్ కార్డు తీసుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మొత్తం 90మంది పోలీసులు 200 ఇళ్ల తనిఖీ చేశారు. అనంతరం సరైన ధ్రువపత్రాలు లేని 72 బైక్‌లు, 7 ఆటోలు, ఒక కారు, నంబర్ ప్లేట్ లేని 15 బైక్‌లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ప్రొబెషనరి అధికారి సాయికిరణ్, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్, శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ నరేందర్

బోధన్: అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం ఎడపల్లి మండలంలోని జానకంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ మిద్దె న రేందర్ సహకార జెండాను ఆవిష్కరించి మాట్లాడా రు. సహకార సంఘం ద్వారా అందిస్తున్న సేవలను సభ్యులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

గోదాముల తనిఖీ



నవీపేటలోని గోదాములో వివరాలు తెలుసుకుంటున్న ఏవో నవీన్‌కుమార్

నవీపేట: నవీపేట సొసైటీ పరిధిలోని నవీపేట, అబ్బాపూర్(ఎం), పోతంగల్, అభంగపట్నం గ్రామాల్లో ఉన్న ఎరువుల గోదాములను ఏవో నవీన్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. గోదాములలో నిల్వ ఎరువుల వివరాలను సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరాలకు అనుగుణంగా ఎరువులను సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. 50 శాతం వరినాట్లు పూర్తవడంతో ఇప్పటి వరకు 1774 ఎంటీఎస్‌ల యూరియా, 2036 ఎంటీఎస్‌ల ఇతరకాంప్లెక్స్ ఎరువులను రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మాక్లూర్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాజశేఖర్ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫోన్లు అధికంగా వాడే వారే సైబర్ మోసాలకు గురవుతున్నారని అన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై రమేశ్, ప్రిన్సిపాల్ సరళ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మాసపూజోత్సవం



బాల్కొండ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం అయ్యప్ప మాసపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మెట్ల పూజను వైభవంగా చేపట్టారు. స్థానికులు మధుసూదన్, రవి ప్రసాద్ భక్తులకు అన్నదానం చేశారు. అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బోధన్: ఎడపల్లి గ్రామ కౌండిన్య గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు శనివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సభ్యులు సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా కుర్మిండ్ల మల్లాగౌడ్, ఉపాధ్యక్షుడిగా కేసరి ప్రభాకర్ గౌడ్, కార్యదర్శిగా మల్లెపూల అంజాగౌడ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు కె రవిగౌడ్, పి అశోక్ గౌడ్, పుట్ట నర్సాగౌడ్, కిష్టాగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నాగ గౌడ్, ప్రహ్లాద్ గౌడ్, రమణగౌడ్, ఆకుల నర్సాగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, తాళ్ల లక్ష్మణ్‌గౌడ్, శంకర్‌గౌడ్, బాలరాజు గౌడ్, సాయిచరణ్ గౌడ్ పాల్గొన్నారు.

నేటి చిత్రం



మూలమలుపు.. ప్రమాదానికి పిలుపు

మాక్లూర్: మండలంలోని గాలిబ్‌నగర్ నుంచి కల్లెడికి వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా మూలమలుపు ఉంది. దీనికి తోడు మూలమలుపు వద్ద భారీ గుంత ఏర్పడింది. గుంత తెలియని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి – గంగోల్ల ప్రళయ్‌తేజ్, కల్లెడి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

ఆర్మూర్ : 90102 44405 | బాల్కొండ : 96666 49049 | బోధన్ : 99636 95349

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



మంథనిలో బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు, బీడి కార్మికులు



ఆర్మూర్‌లో గోడప్రతులను ఆవిష్కరిస్తున్న టీయూసీఐ నాయకులు



నందిపేటలో కార్మికులు, నాయకులు

పెర్కిట్/ ఆర్మూర్‌టౌన్/ నందిపేట్: కార్మిక రంగంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9న చేపడుతున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ పిలుపునిచ్చారు. ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో శనివారం ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ రూపొందించిన లేబర్ కోడ్ నష్టాల బుక్‌లెట్‌ను బీడీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. కార్మిక రంగాన్ని దెబ్బ తీసే విధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు బాలామణి, లక్ష్మి, రుక్మాబాయి, పద్మ, కౌసల్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని దేశాయి బీడీ కంపెనీలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తెన్న, నజీర్, శ్రీనివాస్, నిఖిల్, గంగాధర్, రవి, రాజేశ్వర్, రాజేందర్, వినయ్, విక్రయ్, రమేశ్, పెద్దన్న, అశోక్ నారాయణ పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలను పారిశుద్ధ్య కార్మికులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు, ఎస్‌కే అబ్దుల్, అంజన్న, దేవన్న, కార్మికులు పాల్గొన్నారు.

ముందుకు సాగని రోడ్డు పనులు

- ఇబ్బంది పడుతున్న మాక్లూర్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు

మాక్లూర్: మండల కేంద్రంలోని నర్సింగ్ కళాశాలకు వెళ్లే సీసీ రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. రోడ్డు నిర్మాణానికి గతంలో నిధులు మంజూరైనా పనులను మాత్రం ఇంకా ప్రారంభం కావడం లేదు. ఫలితంగా గుంతల రోడ్డుతో కళాశాలకు వచ్చే విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కళాశాల నుంచి విద్యార్థులను తీసుకెళ్లే బస్సు సైతం అతి కష్టం మీద వెళ్తోంది. వర్షాకాలంలో గుంతలమయంగా ఉన్న రోడ్డుతో ప్రయాణం అతికష్టంగా మారుతోందని, దీంతో కళాశాలకు సరైన సమయానికి వెళ్లలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది క్రితం మండల కేంద్రంలో ఉన్న నర్సింగ్ కళాశాలను పరిశీలించడానికి వచ్చిన నాటి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధ్వానంగా ఉన్న రోడ్డును చూసి విచారం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులతో చర్చించి అరకిలోమీటరు పొడవు సీసీ రోడ్డు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ. 13.50 లక్షలు మంజూరు చేయించారు. గత ఏడు నెలల క్రితం నాటి కాంట్రాక్టర్ నామమాత్రంగా పనులు ప్రారంభించారు. కానీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి గుంతలమయంగా ఉన్న నర్సింగ్ కళాశాలకు వెళ్లే రహదారిని సీసీ రోడ్డుగా మార్చాలని విద్యార్థులు, బోధన సిబ్బంది కోరుతున్నారు.



నర్సింగ్ కళాశాలకు వెళ్లే రోడ్డు

పనులు పూర్తి చేయిస్తాం

పనులు చేపట్టే కాంట్రాక్టర్‌ను మార్చాం. త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తాం. గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే సీసీ రోడ్డు నిర్మాణంలో జాప్యం జరిగింది. ఇక ముందు అలా జరగదు.

– సాయి సూర్య (పంచాయతీ రాజ్ ఏఈ), మాక్లూర్

అంగన్‌వాడీ చిన్నారులకు కంటి పరీక్షలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆర్‌బీఎస్‌కే టీం ద్వారా చిన్నారులకు డాక్టర్ భుజంగ్‌రావు కంటి పరీక్షలను శనివారం నిర్వహించారు. తల్లితండ్రులు చిన్నారులకు సెల్‌ఫోన్లు ఇవ్వద్దని, వాటి ద్వారా కంటి చూపు తగ్గే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఏఎన్ఎం రాజవ్వ, ఆశావర్కర్లు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం



కమ్మర్‌పల్లి: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మినిమి హైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్‌-19, ఫిఫ్టీ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైన సౌమిత్ అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం సౌమిత్‌ను అభినందించారు. కరస్పాండెంట్ బాలి రవీందర్, పీఈటీ సంజీవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పీఎస్ పరిధిలో పోయిన సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు అప్పగించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ శనివారం తెలిపారు. బాధితులు అశోక్, దేవప్రసాద్, అఫ్రోజ్‌కు ఫోన్లు అందించినట్లు పేర్కొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



అశ్వంత్



ముస్కాన్

రెంజల్: రెంజల్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని ఎంఈవో, రెంజల్ హైస్కూల్ హెచ్‌ఎం అంజనేయులు శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన అశ్వంత్, ముస్కాన్‌లు ఎంపికయ్యారని వివరించారు. పాఠశాల నుంచి మొదటిసారి ట్రిపుల్ ఐటీకి విద్యార్థులు ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులను పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు నాందేవ్, భూమయప్ప, అరుణ్, సుధాకర్, గంగాధర్, శేఖర్, ముత్తయ్య, కమరున్నీసాలు అభినందించారు.

మాక్లూర్‌లో..



ఆసీఫాను అభినందిస్తున్న నిత్యానందం

మాక్లూర్: మండలంలోని గుత్ప సీపీఆర్ఎం పాఠశాలకు చెందిన ఆసీఫా బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నిత్యానందం తెలిపారు. అనంతరం విద్యార్థినిని అభినందించారు. అలాగే కల్లెడి ప్రభుత్వ పాఠశాలకు చెందిన షేక్ మహిక్, ఎస్ శరణ్య, జి మల్లీశ్వరి ఎంపికయ్యారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: వేల్పూర్ మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి బాసర ట్రిపుల్ ఐటీకి 17 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. రామన్నపేట్ హైస్కూలు నుంచి ఆరుగురు, వేల్పూర్ నుంచి ముగ్గురు, మోతె, పడగల్, కుకునూర్ హైస్కూళ్ల నుంచి ఇద్దరు చొప్పున, అంక్సాపూర్, పచ్చల నడ్కుడ హైస్కూళ్ల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఎంపికైనట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు శివాజీ, రాజన్న, గణేశ్, రాంచందర్, రమేశ్‌కుమార్, హరిచరణ్, మల్లీశ్వరి తెలిపారు.

బాల్కొండలో..



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో రాజేశ్వర్

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు దినేశ్, భవ్య, ఆశ్వంత్, వైశాలి, నేహాల్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఎంఈవో రాజేశ్వర్ వీరిని అభినందించారు. ముప్కాల్ ఉన్నత పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం గంగారాం తెలిపారు. బాల్కొండ మోడల్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.

సాలూరలో..



చరణ్‌తేజ

బోధన్: సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి డి చరణ్ తేజ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హైస్కూల్ కరస్పాండెంట్ లతా రాజు తెలిపారు. అనంతరం విద్యార్థి చరణ్‌ను అభినందించారు.

మోర్తాడ్‌లో..



అంకం శ్రీహిత, సుంకెట్



వేముల నిహారిక, సుంకెట్



బండి అనూశ్రీ, సుంకెట్



పీవీ అస్మిత, తిమ్మాపూర్

మోర్తాడ్: మండలంలోని సుంకెట్, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థినులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. సుంకెట్‌కు చెందిన అంకం శ్రీహిత, వేముల నిహారిక, బండి అనూశ్రీ, తిమ్మాపూర్‌కు చెందిన పీవీ అస్మితలు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారని హెచ్‌ఎంలు పెద్ది సంతోష్‌కుమార్, సమ్మిరెడ్డిలు తెలిపారు.

రుద్రూర్, కోటగిరిలో..



గోపు హరికృష్ణ



గాయిక్వాడ్ రితిక

రుద్రూర్: మండలంలోని మోడల్ స్కూల్, పొతంగల్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. కోటగిరి మండలం రాంపూర్‌కు చెందిన గోపు హరికృష్ణ, పొతంగల్ మండల కేంద్రానికి చెందిన గాయక్వాడ్ రితిక ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.